ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

రామా చంద్రమౌళి కథలు -మేధావుల అస్తిత్వ వేదనలు – విశ్లేషణ

నోసిన వెంకటేశ్వర్లు[1]

పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగము, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫోన్ నెంబర్: 7893346176, మెయిల్: nosina02@gmai.com

డాక్టర్. ఎం. విజయ శ్రీ[2]

రిసెర్చ్ గైడ్, అసోసియేట్ ప్రొఫెసర్ (రిటైర్డ్), తెలుగు శాఖ , జే.కే.సి కాలేజ్, గుంటూరు.

Received:25/08/2026
Article Accepted: 25/09/2026
Published Online: 28/09/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.3.262

1. వ్యాస సంగ్రహం:

రామా చంద్రమౌళి గారి సాహిత్యంలో భౌతికంగా అన్నీ ఉన్నప్పటికీ, అంతరంగంలో లోపల ఏదో వెలితితో, అస్తిత్వ సంక్షోభంతో మధనపడే ఉన్నత విద్యావంతులు మరియు మేధావుల పాత్రల విశ్లేషణ ఈ వ్యాసంలో పొందుపరచబడింది. ప్రొఫెసర్ నీరజ ("ఖాళీ"), రచయిత్రి నీల ("తలవంచుకుని నిలబడి"), డాక్టర్ పుష్ప ("అంటుకున్న అడవి"), ప్రొఫెసర్ శంకరం ("ఒక శంకరం.. ఒక శాంత"),
శతదేవ సాంభశివ ("ఆ తర్వాత"), డాక్టర్ శ్రీనివాస్ ("అనిమిత్తం"), ప్రొఫెసర్ శంకరనారాయణ ("లోపల ఖాళీ") వంటి పాత్రలు గురించి ఈ వ్యాసంలో విశ్లేషించడం జరిగింది.

కీలక అంశాలు: ఉన్నత విద్యావంతుల అస్తిత్వ సంక్షోభం, సామాజిక, భౌతిక, మానసిక సంఘర్షణలు.

3. పరిచయం:

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

సాహిత్యం అనేది సమాజానికి ప్రతిబింబం వంటిది. సమాజంలో జరుగుతున్న మార్పులను, ఎదురవుతున్న సవాళ్లను మరియు మనిషిలోని అంతర్గత సంఘర్షణలను కథా రూపంలో ఆవిష్కరించడం ద్వారా సామాజిక స్పృహను పెంపొందించవచ్చు. రామా చంద్రమౌళి కథలు ఆధునిక సమాజంలోని విభిన్న కోణాలను, ముఖ్యంగా వ్యవస్థాగత లోపాలను మరియు క్షీణిస్తున్న మానవీయ విలువలను లోతుగా విశ్లేషించారు.

4. అస్తిత్వ వేదన కలిగిన మేధావుల పాత్రలు- విశ్లేషణ:

భౌతికంగా అన్నీ ఉన్నా, లోపల ఏదో వెలితిలో, అస్తిత్వ సంక్షోభంలో మధనపడే పాత్రలు.

4. 1. ప్రొఫెసర్ నిరజ:

"ఖాళీ" కథలోని ప్రొఫెసర్ నిరజ (కథా సంపుటి: పిల్లనగ్రోవి నిలువెల్లా గాయాలు) భౌతిక విజయాలు సాధించినప్పటికీ, అంతరంగంలో అస్తిత్వ సంక్షోభాన్ని అనుభవించే ఉన్నత మేధావిగా కనిపిస్తుంది. 59 సంవత్సరాల వయసున్న నిరజ రాత్రింబవళ్ళు కష్టపడి డాక్టరేట్ సాధించి, ప్రొఫెసర్‌గా ఎదిగింది. 18 మంది విద్యార్థులకు PhD మార్గదర్శకత్వం వహించడమే కాకుండా, ఉత్తమ ఉపాధ్యాయినిగా **రాష్ట్రపతి పురస్కారాన్ని** కూడా అందుకుంది. ఈమె భర్త **నారాయణదాసు** 35 ఏళ్ల దాంపత్య జీవితంలో ఒక పెద్ద రాజకీయ నాయకుడిగా, మంత్రిగా, AICC కార్యదర్శిగా ఎదిగి, కోట్లాది రూపాయల కాంట్రాక్టులు, బ్యాంక్ అకౌంట్లు నిర్వహించి, పసిఫిక్ మహాసముద్రంలో విమానం కూలిన ప్రమాదంలో మరణిస్తాడు. ఈమె ఏకైక కుమార్తె **ఉమాదేవి గ్రేక్వాల్డ్** అమెరికాలోని 'ఫైజర్'లో మానవ మూలకణాల పరిశోధనలో జగత్ప్రసిద్ధి చెందిన బయోటెక్నాలజిస్ట్/శాస్త్రవేత్త. పేరు, ప్రతిష్ట, హోదా, ధనం అన్నీ ఉన్నప్పటికీ, చిత్రానది ఒడ్డున నిలబడి లోయలోకి చూస్తూ తన లోపల ఉన్న 'పరిపూర్ణ శాంతి రాహిత్యాన్ని' (ఆంతరంగిక ఖాళీని) గురించిన అన్వేషణలో మునిగిపోతుంది. చదువుకూ, డబ్బుకూ, హోదాలకూ అతీతమైంది, కేవలం ఆత్మకూ, హృదయానికి మాత్రమే సంబంధించింది ఏదో ఉందనే తాత్విక వేదనను ఆమె అనుభవిస్తుంది.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

4.2. నీల:

రామా చంద్రమౌళి గారి **"జనన బీభత్సం మరణ సౌందర్యం"** కథా సంపుటిలోని **"తలవంచుకుని నిలబడి"** కథలో **రచయిత్రి నీల** ప్రధాన పాత్రగా కనిపిస్తుంది. సమాజంలో పేరు, ప్రతిష్టలు పొందినప్పటికీ, ద్వంద్వ నీతితో బతికే వ్యక్తుల నైతిక పతనాన్ని, అంతఃక్షోభను ఈ పాత్ర ప్రతిబింబిస్తుంది. నీల 56 ఏళ్ల ప్రముఖ స్త్రీవాద రచయిత్రి. సమాజంలో గొప్ప రచయిత్రిగా ఎన్నో సత్కారాలు, పురస్కారాలు పొందుతూ గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతుంటుంది. బయటకు సన్మానాలు పొందుతున్నప్పటికీ, 'తను తప్పు చేసిందా?' అనే ప్రశ్న గత పాతికేళ్లుగా ఆమెను నిరంతరం వేధిస్తూ ఉంటుంది. ఆ అగ్నిపర్వతం లాంటి అంతఃక్షోభను నిశ్శబ్దంగా భరిస్తూ, లోపల తీవ్రంగా దుఃఖిస్తూ, సమాజం ముందూ మరియు సొంత పిల్లల ముందూ నటిస్తూ జీవిస్తుంటుంది. ఎంతో వైభవంగా జరుగుతున్న అభినందన సభలో వేలాది మంది సమక్షంలో **ఉష** అనే యువతి నీల చెంప చెళ్లుమనిపించి, మైక్ లాక్కుని పిడుగులు కురిపిస్తున్నట్లు ప్రసంగిస్తుంది. నీల ముసుగును, తెరలను చించి తూటాల వంటి ప్రశ్నలతో ఆమె నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తుంది. ఆ సంఘటనతో సభలోని వేలాదిమంది కళ్లల్లో ఏవగింపు, రోత, అసహ్యం, జుగుప్స నిండిపోగా, నీలను ఒంటరిని చేసి ఒక్కొక్కరుగా సభ నుంచి బయటకు వెళ్ళిపోతారు. సభలో జరిగిన అవమానం తర్వాత రాత్రి వేళ వర్షంలో గొడుగు పట్టుకుని నడుస్తూ, పదే పదే తన చెంపను తడుముకుంటూ ఆత్మపరిశీలన చేసుకుంటుంది. పైకి ఎంతటి సత్కారాలు పొందినా, నిజం బట్టబయలైనప్పుడు సమాజం ముందు, పిల్లల ముందు దోషిగా **"తలవంచుకుని నిలబడక తప్పదు"** అనే చేదు నిజాన్ని ఆమె పాత్ర గ్రహిస్తుంది.

4.3. డాక్టర్ పుష్ప:

రామా చంద్రమౌళి గారి **"తాత్పర్యం"** కథా సంపుటిలోని **"అంటుకున్న అడవి"** కథలో **డాక్టర్ పుష్ప** ప్రధాన పాత్రగా కనిపిస్తుంది. వృత్తిపరంగా ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ, దాంపత్య జీవితంలో ఆత్మీయత, అనురాగాలు కరువై ఆంతరంగిక అస్తిత్వ వేదనను అనుభవించే ఒక ఆధునిక స్త్రీ పాత్రకు పుష్ప నిదర్శనం. డాక్టర్ పుష్ప వృత్తిరీత్యా **ప్రభుత్వ గైనకాలజిస్ట్**

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

(విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తుంది). ఆమె భర్త **నిరంజన్** నాన్ టెక్నాలజీలో డాక్టరేట్ పొందిన ఒక ప్రసిద్ధ శాస్త్రవేత్త. నిరంజన్ నిరంతరం తన పరిశోధనలు, సెమినార్లు, పేపర్ ప్రజెంటేషన్లలోనే మునిగి తేలుతూ, భార్య పట్ల కనీస ప్రేమానురాగాలు కాని, శారీరక/మానసిక అనుబంధం కాని చూపించడు. సంవత్సరాలు గడుస్తున్నా భర్తలో ఏ రకమైన ఆత్మీయత లేకపోవడంతో పుష్ప వైవాహిక జీవితం ఎండిపోయిన ఎడారిలా, ఆంతరంగిక క్షోభలో రగిలిపోయే "అంటుకున్న అడవి"లా మారిపోతుంది. తనలోని ఒంటరితనాన్ని, ఆవేదనను బయటకు చెప్పుకోలేక తన ట్యాబ్‌లో కవిత్వ రూపంలో రాసుకుంటూ ఉపశమనం పొందుతుంటుంది. ఇంటర్మీడియట్ రోజుల్లో తనకు ప్రేమలేఖ రాసి, ఆ తర్వాత జంతుశాస్త్ర ప్రొఫెసర్‌గా స్థిరపడిన పాత మిత్రుడు **శంకరం** దాదాపు పద్దెనిమిదేళ్ల తర్వాత ఆమె జీవితంలోకి మళ్లీ వస్తాడు. భర్త నిరంజన్ టూర్‌లో ఉన్న సమయంలో, శంకరంతో గడిపిన క్షణాల్లో తనలోని భావోద్వేగ లోటును, ప్రేమానురాగాలను వెతుక్కోవడానికి ప్రయత్నిస్తుంది. శంకరంతో ఇంట్లో ఉన్న సమయంలో, హఠాత్తుగా ఫ్లైట్ ఆలస్యమై/రద్దయి భర్త నిరంజన్ బ్రీఫ్‌కేస్‌తో ఇంటి ముంగిట్లోకి రావడం కథలో తీవ్రమైన నాటకీయ క్షణాన్ని, పరిణామాలను ఆవిష్కరిస్తుంది. డాక్టర్ పుష్ప పాత్ర ద్వారా రచయిత కేవలం బౌతిక సౌకర్యాలు, వృత్తిపరమైన హోదాలు ఉంటే సరిపోదని, జీవిత భాగస్వాముల మధ్య **ఆత్మీయత, అనురాగం మరియు స్పందన లేని వైవాహిక జీవితం ఎంతటి మానసిక సంక్షోభానికి దారితీస్తుందో** ఎంతో లోతుగా విశ్లేషించారు.

ఈ విధంగా, ఈ కథల్లోని స్త్రీ పాత్రలు కేవలం బాధితులుగా మాత్రమే కాకుండా, వ్యవస్థను ప్రశ్నించే చైతన్యదీపాలుగా కూడా కనిపిస్తాయి.

4.4. ప్రొఫెసర్ శంకరం:

రామా చంద్రమౌళి గారి **"పిల్లనగ్రోవి నిలువెల్లా గాయాలు"** కథా సంపుటిలోని **"ఒక శంకరం.. ఒక శాంత"** కథలో **ప్రొఫెసర్ శంకరం** అత్యున్నత వైజ్ఞానిక ప్రతిభ, అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన మేధావిగా, అలాగే సమాజ మార్పు కోసం ఉన్నత పదవులను త్యజించిన ఆదర్శమూర్తిగా ఆవిష్కరించబడ్డారు. ప్రొఫెసర్ శంకరం నాసాలో న్యూక్లియర్ సైంటిస్ట్‌గా పనిచేసిన విజ్ఞాన ఖని. బెనారస్ హిందూ యూనివర్సిటీ నుండి భ్యోమశాస్త్రంలో పి.జి., ఐఐటీ కాన్పూర్ నుండి స్పేస్ సైన్స్,

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

మరియు అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోస్పేస్‌లో డాక్టరేట్, పోస్ట్ డాక్టోరల్ పూర్తి చేసిన అరుదైన మేధావి. ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, రాడార్ కమ్యూనికేషన్ రంగాలలో అంతర్జాతీయ నిపుణుడు. శంకరం కేవలం భౌతిక శాస్త్రానికే పరిమితం కాకుండా, ఐన్‌స్టీన్ సిద్ధాంతాలను, ఫోటాన్ల వేగాన్ని అధర్వణ వేదంలోని ఆధ్యాత్మిక రహస్యాలతో, ప్రాచీన సంస్కృతితో సమన్వయం చేస్తూ ఆలోచించే తాత్విక దార్శనికుడు. గవర్నర్ ఆయనను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా నియమించినప్పటికి, ఆ ఆఫర్‌ను ఆయన నిరాకరిస్తారు. ప్రస్తుత సమాజం, విద్యా వ్యవస్థ అవినీతితో కుళ్ళిపోయిందని గ్రహించి, "సమాజానికి మేజర్ ఆపరేషన్ జరగాలి.. నావంటి వందమంది వరిష్ఠ పౌరులతో ఒక కొత్త తరాన్ని తయారుచేసే ప్రథమ విద్యా సంస్కరణ చేపట్టాలి" అని సంకల్పించి ఆ ఉన్నత పదవిని తిరస్కరిస్తారు. తన భార్య డాక్టర్ జానకితో కలిసి 'అంకురం' అనే కుగ్రామాన్ని దత్తత తీసుకొని, సోలార్ విద్యుద్దీపాలు, నాణ్యమైన విద్యాబోధన, సమిష్టి అభివృద్ధి ద్వారా దానిని ఒక మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతారు. అడవి, గిరిజన ప్రాంతాల్లోని నిరుపేద ప్రజల్లో వెలుగులు నింపడానికి తమ విజ్ఞానాన్ని అంకితం చేస్తారు. తన ఆదర్శ ఆలోచనలతో కుమారుడు రామును పెంచి పెద్ద చేస్తారు. రాము పునరుద్ధరణ శక్తి మూలాల్లో పరిశోధనలు చేసి, గిరిజన/గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేసిన సేవలకు గాను అంతర్జాతీయ **'రామన్ మెగసెసే'** పురస్కారాన్ని అందుకుంటాడు.

4.5. శతదేవ సాంభశివ:

రామా చంద్రమౌళి గారి **"పిడికెడు పక్షి విశాల ఆకాశం"** కథా సంపుటిలోని **"ఆ తర్వాత"** కథలో **శతదేవ సాంభశివ (కుమ్మరి సాంబశివ)** పాత్ర స్వార్థరహిత శ్రమజీవనానికి, ఆధ్యాత్మిక తాత్వికతకు మరియు నిశ్శబ్ద త్యాగానికి ప్రతీకగా నిలుస్తుంది. కుమ్మరి కులంలో పుట్టిన సాంబశివ వడ్రంగి పని, వెల్డింగ్, కసాయి పని, ఆటో నడపడం, సెలూన్ పని.. ఏ పని లభించినా అత్యంత నైపుణ్యంతో, ప్రేమతో, పర్‌ఫెక్ట్‌గా పూర్తిచేసే "సర్వకలావల్లభుడు". భగవద్గీతలోని "అవసరానికి మించి పోగుచేయడం దుఃఖానికి మూలం" అనే తాత్త్విక సూత్రాన్ని నిజ జీవితంలో పాటిస్తాడు. రోజువారీ అవసరాలకు సరిపడా డబ్బులు రాగానే పని చేయడం ఆపేస్తాడు తప్ప, రూపాయి కూడా

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

అదనంగా దాచుకోవాలనే ధనాశ పడడు. 'శతదేవ' అనే కలంపేరులో ఆయన రాసే కవిత్వ సంపుటులు మార్కెట్‌లోకి రాగానే అమ్ముడుపోతాయి. కాని కీర్తిప్రతిష్టలకు, సన్మానాలకు ఆమడ దూరంలో ఉంటూ తన చిరునామా, ఫోన్ నంబర్లు కూడా పుస్తకాలపై వేయకుండా అజ్ఞాతంగా ఉంటాడు. ఆయన విశిష్ట సాహిత్యానికి గాను కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ప్రకటించినప్పుడు, ప్రచార విముఖుడైన సాంభశివను వెతికి పట్టుకోవడం అధికారులకు పెద్ద సవాలుగా మారుతుంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆప్తమిత్రురాలు **వకుల**కు నిశ్శబ్దంగా అండగా నిలుస్తాడు. తనకు కడుపు క్యాన్సర్ (ఆబ్డామినల్ క్యాన్సర్) వచ్చి ఆసుపత్రిలో రేడియేషన్ చికిత్స పొందుతున్నా ఆ బాధను బయటకు చెప్పడు. అకాడమీ పురస్కారం ద్వారా వచ్చిన **50,000 నగదు చెక్కును**, తన ప్రాణప్రదమైన పుస్తకాలను అమ్మి తెచ్చిన సొమ్మును వకులకే ధారపోస్తాడు. ఈ విధంగా శతదేవ సాంబశివ పాత్ర ఒక చల్లని గాలి వీచికలా వచ్చి, తన శ్రమతో, అక్షరాలతో, త్యాగంతో సమాజాన్ని స్పృశించి నిశ్శబ్దంగా నిష్క్రమించే అమరమూర్తిగా నిలుస్తుంది.

4.6. డాక్టర్ శ్రీనివాస్:

రామా చంద్రమౌళి గారి "పిల్లనగ్రోవి నిలువెల్లా గాయాలు" కథా సంపుటిలోని "అనిమిత్తం" కథలోని ప్రధాన పాత్ర డాక్టర్ శ్రీనివాస్ . వృత్తిపరమైన పరుగుపందెంలో యంత్రంలా మారిన ఒక ఆధునిక వైద్యుడిలో మానవీయ స్పందనలు, ఆంతరంగిక చైతన్యం ఎలా మేల్కొన్నాయో ఈ పాత్ర ద్వారా రచయిత ఆవిష్కరించారు. డాక్టర్ శ్రీనివాస్ ఒక ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్‌లో పనిచేసే అత్యంత బిజీయైన హృద్రోగ నిపుణుడు (కార్డియాలజిస్ట్) . ప్రతినిత్యం ఓపెన్ హార్ట్ సర్జరీలు చేస్తూ, రూ. 50,000 రెమ్యునరేషన్ తీసుకుంటూ, ఫోన్ కాల్స్ మరియు గడియారంతో పోటీపడుతూ విశ్రాంతి లేని కార్పొరేట్ శైలిలో జీవిస్తుంటాడు . తమ ఇంటికి ఎదురుగా ఉన్న కూలిపోయిన ఒక చిన్న ఇరుకు స్థలంలోకి కొత్తగా వచ్చిన డాక్టర్ సదాశివం (రిటైర్డ్ ONGC సైంటిస్ట్) అనే వృద్ధుడి విలక్షణమైన ప్రవర్తనను శ్రీనివాస్ గమనిస్తాడు . కార్పొరేటర్, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాసిరకంగా వేసి పాడేసిన వీధి రోడ్డును సదాశివం తన సొంత పెన్షన్ డబ్బులతో, స్వయంగా దగ్గరుండి పూడ్చడం,

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ప్లాస్టిక్ వాడకాన్ని వ్యతిరేకిస్తూ ప్లేకార్డు పట్టుకుని నిలబడడం, విధిని శుభ్రంగా ఉంచడం శ్రీనివాస్‌ను ఆశ్చర్యపరుస్తుంది. రోజువారీ జీవితంలో గుండెలను కోసి కుట్టే వైద్యుడైన శ్రీనివాస్, సదాశివం యొక్క నిష్కామ సేవను చూసి తనలోని మెకానికల్ జీవితాన్ని లోలోపల బేరీజు వేసుకోవడం ప్రారంభిస్తాడు. డిసెంబర్ చలి ఉదయాన్న సదాశివం అకస్మాత్తుగా మరణించినప్పుడు, ఆయన భౌతికకాయం చుట్టూ పక్షులు, ఒక కుక్క మరియు పనిపిల్ల అరుణ నిశ్శబ్దంగా రోదిస్తుండటం చూసి డాక్టర్ శ్రీనివాస్ హృదయం ద్రవించిపోతుంది . శారీరకమైన గుండెకు అతీతంగా మనుషులు, పక్షులు, జంతువులన్నింటిలోనూ ప్రవహించే ఏకైక విశ్వజనినమైన ఆత్మీయ హృదయ భాషను గ్రహించి, సదాశివం పార్థివదేహంపైన ఎర్రటి గులాబీలను ఉంచి కన్నీళ్లతో నివాళులర్పిస్తాడు .

4.7. శంకరనారాయణ:

రామా చంద్రమౌళి గారి "లోపల ఖాళీ" కథా సంపుటిలోని శీర్షికా కథ అయిన "లోపల ఖాళీ" లో శంకరనారాయణ ప్రధాన పాత్రగా కనిపిస్తారు. ఆధునిక సమాజంలో భౌతిక పురోగతి, హోదా, ధనం అన్ని ఉన్నప్పటికీ మానవ సంబంధాలలో అనురాగాలు ఎండిపోయి ఆంతరంగికంగా శూన్యతను (ఖాళీని) అనుభవించే వృద్ధ మేధావుల స్థితికి ఈ పాత్ర ప్రతీకగా నిలుస్తుంది.
శంకరనారాయణ 70 సంవత్సరాల వయసున్న రిటైర్డ్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంజనీరింగ్. ఆయన వృత్తిరీత్యా ఇంజనీరింగ్ ప్రొఫెసర్ మాత్రమే కాక, సమాజంలో ఎనలేని గౌరవం పొందిన పెద్ద రచయిత మరియు కవి. బాహ్య ప్రపంచానికి ఎంతో విజయవంతమైన వ్యక్తిగా కనిపిస్తున్నప్పటికీ, లోపల తీవ్రమైన అస్తిత్వ శూన్యతతో బాధపడుతుంటారు. ఈ క్రమంలో ప్రసిద్ధ సైకియాట్రిస్ట్ డాక్టర్ కుమార్ వద్దకు క్రమం తప్పకుండా వెళ్తూ, "నేను మనుషుల్ని ప్రేమించలేకపోతున్నాను.. అసలు ప్రస్తుత సమాజంలో మనుషులే ఎదుటివారిని ప్రేమించే జన్మసిద్ధమైన గుణాన్ని క్రమక్రమంగా కోల్పోతున్నారు" అని తన సమస్యను వ్యక్తపరుస్తారు. ఆయన ఇల్లు, సన్మాన జ్ఞాపికలు, రాసిన పుస్తకాలతో నిండి ఉన్నప్పటికీ మానసిక ఆత్మీయత కరువవుతుంది. పిల్లలు డిగ్రీలు, ఉద్యోగాలు, ఇంటర్నెట్, ఎవరి గదుల్లో వారుండే స్వార్థపరమైన జీవనశైలికి అలవాటుపడతారు. ఆయన కుమార్తె శ్రీదేవి అమెరికాలోని బాల్టిమోర్‌లో ఒక బ్లాక్ నీగ్రో రిచర్డ్స్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుని

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

దూరమవుతుంది. దాంతో కుటుంబంలో ఒకరికొకరు ప్రేమను ఇచ్చు పుచ్చుకునే బంధాలు విచ్ఛిన్నమైపోతాయని బాధపడతారు. సమాజంలోని ఈ 'ప్రేమ రాహిత్యానికి' కృంగిపోకుండా, ఆధ్యాత్మిక మరియు వైజ్ఞానిక పుస్తకాల ద్వారా మనిషి శరీరం/మెదడులో శ్రవించే రసాయనాల (ఎండోర్ఫిన్, డోపమైన్, సెరోటోనిన్, ఆక్సిటోసిన్) పాత్రను అధ్యయనం చేస్తారు. మనిషి తనలో నిక్షిప్తమైన శక్తులను, మానవ కళ్యాణకారక బాధ్యతలను గుర్తించినప్పుడు 'వసుధైక కుటుంబం' అనే అత్యున్నత ప్రేమానుభూతి సిద్ధిస్తుందని గ్రహించి ప్రశాంతత పొందుతారు.

5. ముగింపు:

రామా చంద్రమౌళి గారి సాహిత్యంలో అస్తిత్వ వేదన కలిగిన మేధావుల పాత్రలు కేవలం భౌతికమైన హోదాలు, విజయాలు, ధనం ఉన్నంత మాత్రాన మనిషి జీవితంలో పరిపూర్ణత సాధించలేడని చాటిచెబుతాయి. ఈ కథల్లోని ప్రొఫెసర్లు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు మరియు రచయితలు తమ లోపలి అంతఃక్షోభను, వైవాహిక బంధాలలోని ఖాళీలను, వ్యవస్థాగత లోపాలను విశ్లేషిస్తూనే — త్యాగం, సేవాభావం, విద్యార్జన, సమాజ శ్రేయస్సు మరియు విశ్వజనీనమైన ఆత్మీయత ద్వారా మాత్రమే మనిషికి నిజమైన ఆత్మశాంతి సిద్ధస్తుందని నిరూపిస్తారు.

ఆధార గ్రంథాలు:

'కథానిక స్వరూప స్వభావాలు', - దక్షిణామూర్తి పొరంకి,
తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య వెలమల సిమ్మన్న
తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు - ఆచార్య వెలమల సిమ్మన్న
తెలుగు సాహిత్య సమీక్ష - ఆచార్య జి.నాగయ్య
'కథలెలారాస్తారు' - నాగేశ్వరరావు తాళ్ళూరు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 2005
కథా శిల్పం – వల్లంపాటి వెంకట సుబ్బయ్య